సన్న బియ్యం కొనే ఇబ్బంది లేదు

- గతంలో దొడ్డుబియ్యం అమ్ముకునేవారు
- నేడు పేదలు సంతోషంగా ఉన్నారు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- హన్వాడ ఎస్సీ కాలనీలోని అంజిలమ్మ
- రాములు నివాసంలో లబ్ధిదారులతో కలిసి భోజనం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ఈ రోజు చాలా సంతోషంగా ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్వాడ మండల కేంద్రానికి చెందిన సన్నబియ్యం లబ్ధిదారులు అంజిలమ్మ రాములు దంపతులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు.

లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్‌షాపుల ద్వారాదొడ్డు బియ్యం పంపిణీ చేసేవారని, వాటిని చాలామంది లబ్ధిదారులు ఇతరులకు అమ్మి సన్న బియ్యం కొనేవారని,ఇప్పుడు అలా కాదని,ఇచ్చినమాట ప్రకారం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.రేషన్‌షాపు ద్వారా తీసుకొచ్చిన సన్న బియ్యంతో అంజిలమ్మ వండిన భోజనం చేశానని,ఆమె రుచిగా వంట చేసి మాకు వడ్డించిందన్నారు. నాతోపాటు మామండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజనం చేశారన్నారు. భోజనం చాలా రుచిగా ఉందని ఆయన చెప్పారు. మంచి భోజనం మాకు పెట్టిన రాములు దంపతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ రెడ్డి, వెంకటయ్య, కె.లక్ష్మణ్, నవనీత, యాదిరెడ్డి, ఎస్సీ సెల్ శంకర్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, జె.వెంకటయ్య, రఘు దాసరి, కలీం, తులసి రామ్ నాయక్, ఎంపిడిఓ యశోద పాల్గొన్నారు.

నేడు ధరూర్‌కు రానున్న
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

గద్వాల,ఏప్రిల్ 18 ప్రభాతవార్త : ధరూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేయుచున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఏర్పాట్లను పరిశీలించారు. ధరూర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభ ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ, సభకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సజావుగా చేపట్టాలని, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. టెంటు,మైక్‌ఏర్పాట్లతో పాటు మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా గ్యాలరి ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. సభ వద్ద అంతరాయం కలగకుండా ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లను విజయవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులుల కదలికలపై సీసీ కెమెరాల ఏర్పాటు

నవాబుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : నవాబుపేట మండల పరిధిలోని ఎన్మనగండ్ల గ్రామ శివారులోని దేవరగుట్టపై చిరుతపులులు సంచరిస్తున్నాయన్న సమాచారంతో జిల్లా ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి శుక్రవారం దేవరపుట్టపై సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆ ప్రాంతంలో చరుత పులి పాదముద్రలను పరిశీలించారు. ఎవరు ఆందోళన చెందవద్దని త్వరలో వాడిని పట్టుకుంటామని గ్రామస్తులకు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు గ్రామస్తులు చుట్టుపక్కల రైతులు ఉన్నారు.



సంఘటన స్థలంలో ఫారెస్టు అధికారులు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

నకిలీపై సర్..

- విత్తనాలు అమ్మే వ్యక్తులు, షాపులపై ప్రత్యేక నిఘా
- పిడి యాక్టులు నమోదు చేస్తామంటున్న పోలీస్‌శాఖ
- రైతులకు డీలర్లకు అవగాహన
- నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

సీడ్ కంపెనీలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: అన్నదాతలు ఆరుకాలం కష్టం చేసి పండించిన పంటకు సరైన మద్దతు ధర లభించినప్పుడు కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది. నెలల పాటు కష్టపడి ధాన్యం చేతికొచ్చిన సమయంలో మార్కెట్కు తీసుకు వెళ్ళకముందు విక్రయించక ముందు అకాల వర్షం లాంటి ప్రకృతి విపత్తులు సంభవించినా ఏమి చేయలేని పరిస్థితి. అలా కాకుండా రైతులకు అవగాహన లేకుండా విత్తనాలు విక్రయించే దుకాణాదారుడికి లైసెన్సు లేకుండా అనుమతి లేని కంపెనీల మందులు కొని పంట దిగుబడి రాక నష్టపోయిన సందర్భాలు ఎన్నో ఉంటాయి. ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఏమీ చేయలేని పరిస్థితి ఉంటుంది. జరగాల్సిన నష్టం జరుగుతోంది. అందుకే అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు సర్కారు సన్నద్ధమవుతున్నది. నకిలీ విత్తనాలు కొని ఆగం కావద్దని సూచిస్తున్నది. లైసెన్సు పొందిన దుకాణాదారుల వద్ద విత్తనాలు కొనాలని అధికారులు ప్రభుత్వ యంత్రాంగం రైతులకు అవగాహన కల్పిస్తున్నది. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నది. విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాల్సి ఉన్నది. ఇప్పటికే పోలీసు శాఖ పెస్టిసైడ్ వ్యాపారులకు సీడ్ కంపెనీలకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలు విక్రయించి పట్టుబడితే, సమాచారం అందిన పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరిస్తున్నారు.

నకిలీ గుర్తించడం ఎలా..?

వ్యవసాయసీజన్ ప్రారంభమవుతుంది రైతులంద రూ విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఫర్టిలైజర్స్ షాపులు మరియు విత్తన విక్రయ కేంద్రాల్లో విత్తనాల కోసం పరుగులు పెడు తున్నారు. అధిక వ్యవసాయ ఉత్పత్తిలో విత్తన పాత్ర కీలకమైనది మిగతా వాటి పనితీరు విత్తనం యొక్క నాణ్యతపైన ఆధారపడి ఉంటుంది. ఏ పంటలో అయిన అధిక ఉత్పత్తి మరియు ఉత్పాదక తను సాధించాలంటే నాణ్యమైన విత్తనాలు ఎన్నుకో వడం పైన ఆధారపడి ఉంటుంది. కానీ ప్రస్తుత కాలంలో వివిధ వ్యాపారులు నకిలీ విత్తనాలను విచ్చలవిడిగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు వీటిపైన అవగాహన లేకుండా రైతులు కొనుగొలు చేసి ఆర్థికంగా దిగుబడి పరంగా నష్టపోతున్నారు. కాబట్టి రైతులు ఈ క్రమంలో నకిలీ విత్తనాలను గుర్తించడంలో అవగాహన కలిగి ఉండి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త వహించాలని నకిలీ విత్తనం అంటే ఏమిటో తెలిసి ఉండాలన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్నాం..

నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని, సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. సీడ్ కంపెనీ లలో పోలీస్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.. నకిలీ విత్తనాలు పట్టుబడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి తెలిపారు.

ఇవీ సూచనలు..

విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలని, విడి విత్తనాలతో అధిక ప్రమాదం గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను, మధ్యవర్తులను నమ్మవద్దని గుర్తింపు పొందిన విత్తన దుకాణాలు, వ్యాపారుల నుండి విత్తనాల కొనుగోలు చేయడం మేలు అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తానాలు అందించడం విత్తన సంస్థల, డీలర్ల బాధ్యత నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదన్నారు.

సీడ్ కంపెనీలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ జిల్లా సరిహద్దుల ప్రాంతంల నుండి నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో అధికారులు ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నారు. రైతులకు, డీలర్స్‌కు అవగాహన కల్పిస్తున్నారు. సరిహద్దులలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ఆదేశాలు జారీ చేశారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలని, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

హక్కుల సాధనకు అందరూ ఒకటవ్వాలి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త: బీసీలు అంటే బలహీనులు కాదని, బలమైన వారని నిరూపించాలని, తమ హక్కులను సాధించుకోవాలంటే బీసీ కులాలు మొత్తం ఒక్కటైనప్పుడే అది సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పచ్చిపాల సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ చైతన్య సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనాభా ఎంతో మన వాటా కూడా అంతే ఉండాలని కులాల వారిగా విడిపోకుండా కలిసికట్టుగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. వీరులు అనేవారు అంతిమ విజయం వరకు పోరాటం చేయాలని, బీసీలు అంటే బలహీనులు కాదని బలమైన వాళ్ళమని నిరూపించే సమయం ఆసన్నమైందని, బిసి కులస్తులందరూ ఒకటై పోరాటం చేసి మన హక్కులను మనం సాధించుకున్నప్పుడే మనకు రాజాధికారం దక్కుతుందని అన్నారు. గతంలో బిజినాపల్లి మండల కేంద్రంలో బీసీ సభకు బీజం పోశారని, నేడు విజయవంతంగా నాగర్‌కర్నూల్‌లో రెండో సభను ఆనందం వ్యక్తం చేశారు. బీసీ నాయకులు వేరే పార్టీ నాయకులుగా ఉండే కన్నా ఆత్మగౌరవంతో సొంత బీసీ పార్టీలో కార్యకర్తలుగా ఉండటమే సరైన ఆత్మగౌరవం అని ప్రశ్నించారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనారిటీ కులాలు ఒక తాటిపై కొచ్చి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ నాయకులను గెలిపించుకొని తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. బానిస బతుకులు మారాలంటే బీసీలకు రాజ్యాధికారం రావాలని అది వచ్చినప్పుడు బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కులాల వారీగా విడిపోకుండా కలిసికట్టుగా పోరాటం చేద్దామని ఈరోజు జరిగిన సమావేశాన్ని తమ తమ గ్రామాల్లోకి వెళ్లి రచ్చబండలు, బస్టాండ్ కూడలి, చాయ్ హోటల్ దగ్గర బీసీల అందరం ఏకేమయ్యాము ఇక మాదే రాజాధికారం అని. చేర్చాజరపాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీ నాయకులను పెద్ద సంఖ్యలు గెలిపించి మన సత్తాను చాటాలని నేడు ఈ సమావేశం ఇంత విజయవంతంగా నిర్వహించినందుకు ఉద్యోగ సంఘ నాయకులను పేరుపేరునా ప్రసంగించారు. రాబోయే రోజుల్లో బీసీల రాజాధికారం అని -మిగతా3లో..

బీసీ చైతన్య సభలో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

మక్తల్ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: జలసౌధలో ఆర్‌అండ్‌ఆర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరించి, వారిని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తూ వస్తుంది. అదే మాదిరిగానే క్రిష్ణ నదిపై ఉన్నటువంటి ఎన్ని లిఫ్టులు గత కొన్ని సంవత్సరాలుగా పని చెయ్యడం లేదు. గడిచిన ఈ కొద్ది కాలంలో కొన్నింటిని అయితే బాగు చేయించుకోగలిగాం. కానీ ఇంకా కొన్ని లిఫ్టులు చిన్న చిన్న సమస్యలతో వాడుకోలేకపోయాయు. వాటిని పరిష్కరించి, కొన్ని వేల ఎకరాలకు సాగు నీటిని అందించాలని వారిని కోరారు. వర్షాకాలంలో నింపుకున్న నీరు కొంత వృధాగా పోతున్నది. దయచేసి వాటిని కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ముంపుగ్రామల ప్రజలు, రైతులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ముంపు వాసులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

బండ రాళ్ల తొలగింపు ప్రక్రియ

సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి

ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

సహాయక చర్యలపై మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : శుక్రవారం ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేట సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సొరంగ ప్రమాద ప్రదేశంలోని డి 2 ప్రాంతంలో పెద్ద పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ, మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని టన్నెల్ బయటకు తరలించే ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతుందని, టిబిఎం స్టీల్ భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్లతో కత్తిరిస్తూ, స్టీల్ భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, డి వాటరింగ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. సహాయక బృందాల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సహాయక సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారని, వారికి అవసరమైన సహాయక సామాగ్రిని, వసతులను, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సహాయక బృందాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదల మోములో చిరునవ్వు

రేషన్ షాపుల వద్ద పండుగ వాతావరణం

రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఎదిరలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా పేదల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుందని, ఒక విప్లవాత్మకమైన మార్పు వచ్చిందని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ఎదిర రైతు వేదిక దగ్గర వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే తాము పండించిన ధాన్యం అమ్మాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వీలైనన్ని ఎక్కువ వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు పండించే సన్న వడ్లు కొనుగోలు చేసి, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మన పిల్లలు చదువుతున్న హాస్టల్‌లో, గురుకుల పాఠశాలల్లో కూడాసన్న బియ్యం ద్వారానే భోజనం అందిస్తున్నామన్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు రేషన్ షాపుల దగ్గర పండుగ వాతావరణం నెలకొందన్నారు. గతంలో పదివేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తే 20 కూడా ప్రజలు ఉపయోగించలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఇప్పుడు 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, 100 మంది లబ్ధిదారులు సన్న బియ్యాన్ని రేషన్ షాపుల్లో తీసుకొని తమ పిల్లలకు కమ్మని వంట చేసి పెడుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, ఐఎన్టీయుసి రాములు యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు హన్మంతు, శివశంకర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అనుప ఆంజనేయులు, సిరిగిరి మురళీధర్, రాములు బచ్చన్న, చర్ల శ్రీనివాసులు, కోస్గి శివప్రసాద్, మలుగు ఆంజనేయులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

శేరి వెంకటాపూర్‌లో సంత ప్రారంభం

కోయిలకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : కోయిలకొండ మండలంలోని శేరి వెంకటాపూర్‌లో శుక్రవారం నూతన సంత ప్రారంభ మయ్యింది. ఈ సంతను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిం లుయాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామంలో ప్రతి శుక్రవారం అన్ని రకాల సరుకులతో సంత కొనసాగుతుందన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ సంతను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సంతలో కూరగాయలతో పాటు నిత్యవసర సరుకులు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. సంత అభివృద్ధి కోసం గ్రామస్తులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప యాదవ్, బాలకృష్ణ, వెంకట్ రాములుగౌడ్, బోయిని కృష్ణ, డీలర్ బాలకృష్ణయ్య, రవి, నారాయణ గౌడ్, శివ రాములుగౌడ్, గోపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పాల బూతురాజు, చిన్న మైబన్న, హోటల్ మైబన్న, శేఖర్ గౌడ్, రాజుయాదవ్, సంజీవ్ యాదవ్, వెంకటయ్య యాదవ్, చిన్న మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, రవి యాదవ్, మహేష్ కుమార్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంతను ప్రారంభిస్తున్న గ్రామస్తులు

జడ్చర్ల తహసీల్దార్‌కు వినతి

జడ్చర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను, హక్కులను ఏ మాత్రం పరిగణలో తీసుకోకుండా వక్ఫ్ సవరణ చట్టం 2025 అమలు చేయడానికి తొందరపాటు చర్యగా తామంతా భావిస్తున్నట్లు వర్క్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం జడ్చర్ల తాసిల్దార్‌కు ముస్లింలు వినతి పత్రం అందజేశారు. సంకుచిత ఆలోచన, ముస్లిం మైనార్టీల పట్ల వివక్ష, రాజ్యాంగం కల్పించిన హక్కులను, గుర్తింపును కాలరాస్తూ వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకుంటుందని ప్రశ్నించారు. ముస్లింలను సమాజాన్ని బలహీనపరచడం అనునిత్యం కేంద్ర ప్రభుత్వం కార్యచరణగా కొనసాగుతుందని, ఇలాంటి చట్టాన్ని ముస్లింలు మాత్రమే వ్యతిరేకించడం లేదు సమాజంలో ఉండే ప్రజాస్వామ్య వాదులు, లౌకికవాదులు, రాజ్యాంగాన్ని గౌరవించే సాధారణ భారత పౌరులు కూడా వ్యతిరేకిస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి నల్ల చట్టాలు ఆమోదయోగ్యమైనవి కావని మేధావి వర్గం తమ నిరసనలను తెలియజేస్తునట్లు పేర్కొన్నారు.

ఇటిక్యాలలో యువత మెగా ఉచిత రక్తదానం

ఇటిక్యాల,ఏప్రిల్ 18 ప్రభాతవార్త : మండల కేంద్రంలో భరత్ రాజన్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా శుక్రవారం వారి మిత్ర మండలి యువత కలసి గద్వాల బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 26 మంది మిత్రమండలి యువత పాల్గొని 26 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమం లో స్నేహితులు భాస్కర్ రాజా రవీంద్ర, ప్రతాప్, రాజు, నరేష్, గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, యా కోబు, యిర్మీయా, సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు పండ్లు, జ్యూస్‌లను పంపిణీ చేశారు. మెగా ఉచిత రక్తదాన శిబిరంలో ఇటిక్యాల ప్రభుత్వ ఆసుపత్రి యునాని డా. ముబీనా పాల్గొని మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడుచుకోవాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వ హించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన యువతకు

పండ్లు, జ్యూస్‌ను పంపిణీ చేసిన డాక్టర్, వైద్య సిబ్బంది

గురుకులలో సీట్లు సాధించిన వావిలాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఇటిక్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని వావిలాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతిలోకి గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థిని విద్యార్థులకు గురుకులాలలో సీట్లు సాధించినట్లు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష రాసేందుకు గాను విద్యార్థులను సన్నద్ధం చేసి గురుకుల ప్రవేశ పరీక్షకు వారికి శిక్షణ ఇచ్చి విద్యార్థులకు బోధించారు. 9 మంది విద్యార్థులు పరీక్ష రాయగా బి. స్నేహ, వర్ష, ఎస్.సాత్విక్. బి. ఈశ్వర్. ఏ.వినోద్ కుమార్. ఇ.పావని. ఏ.రాజ్ కుమార్. ఇ.ప్రవీణ్ గౌడ్ గురుకులాలలో 5వ తరగతిలో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య అందించి పోటీ పరీక్షలకు కూడా పోటీపడేలా అలాగే క్రమశిక్షణతో విద్యార్థులకు చదువు ఉండేలా వచ్చే సంవత్సరంలో కూడా గ్రామంలో పాఠశాలకు విద్యార్థుల హాజరయ్యేలా సంఖ్య పెంచాలని తల్లిదండ్రులు గ్రామ యువత గ్రామ పెద్దలు ముందుకు రావాలని అలాగే గురుకులాల్లో సీటు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిలి శ్రీహరి పై సోషల్ మీడియాలో అసత్య ప్రచా రం చేస్తున్న వారిని గుర్తించి తక్షణ మే చర్యలు తీసుకోవాలని ఆత్మ కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, మఖ్తల్ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్, ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు శుక్రవారం సాయంత్రం ఆత్మకూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందుగా వారు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పై కొంతమంది పనిగట్టుకుని ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయడం తాము తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. శాసనసభ్యులు శ్రీహరి ప్రతినిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం తపన పడుతు న్న విషయాన్ని జీర్ణించుకోలేక కొందరు పనికట్టుకుని ఎమ్మెల్యే ను ప్రతిష్టపాలు చేయడానికి పూనుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాగే ఎమ్మెల్యే పై అసత్య ప్రచారం చేసిన వారిని గుర్తించకపోవడం ప్రస్తుతం అదే తరహాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని ఇప్పటికైనా గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ మహేష్, వెంకటన్న, శ్రీనివాసులు, మనివర్ధన్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రూ.60లక్షలతో బండల సోమేశ్వర స్వామి ఆలయం నిర్మాణం

గద్వాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం లత్తిపురం గ్రామ శివారులోని బండ్లయ్య గట్టుపై స్వయంభూగా బండల సోమేశ్వర స్వామి కొలువయ్యారు. ఇక్కడ రూ. 60 లక్షలు దాతల సహాయంతో బండల సోమేశ్వర స్వామి ఆలయం, చౌడేశ్వరి అమ్మవారి ఆలయాల నిర్మాణం చేపట్టగా అది తుది దశకు చేరుకుంది. వందల ఏళ్ల క్రితం నిర్మించిన బండల సోమేశ్వర స్వామి ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరటంతో నూతన ఆలయ నిర్మాణానికి దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు పూనుకున్నారు. అయితే ఇక్కడ బండల సోమేశ్వర స్వామి వారికి పచ్చిపులుసు, అన్నం నేవేద్యంగా భక్తులు సమర్పించి బండమీదనే తినటం ఇక్కడి ప్రత్యేకత. ప్రతి ఆదివారం ఇక్కడకి లతీపురం, వీరాపురం, బీరెల్లి, అనంతపురం, జింకలపల్లి, కొండేరు ఇలా 30గ్రామాలకు పైగా భక్తులు ఇక్కడి వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. ఇప్పటివరకు ఈ ఆలయాల నిర్మాణం కోసం రూ.57లక్షలను దాతల నుంచి సేకరించారు. మరో రూ.10లక్షలు సేకరించి విగ్రహ ప్రతిష్ట చేపట్టనున్నారు. జూన్ 5న బండల సోమేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కందూర్ సత్యారెడ్డి చెప్పారు.

ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజల కు, సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, మార్కెట్‌కి వచ్చి పోయేటప్పుడు జాగ్రత్తగా ఉం డాలన్నారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఇంట్లో పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగు తుందన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమా దాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుంద న్నారు. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని అన్నారు. మీ ఇంట్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట పోలీసులు ఏఎస్సై ఆంజనేయులు, మహిళా పోలీసులు అర్చన, శిరీష, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకులకు రోగుల అవస్థలు పట్టవా...

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ధ్వజం

ఆత్మకూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గత నాలుగు నెలల క్రితం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభించినటువంటి దయాలసిస్ సెంటర్ కేవలం ప్రారంభానికి మాత్రమే నోచుకుందని ఇప్పటివరకు డయాలసిస్ రోగులకు ఎలాంటి సేవలు అందించకపోవడం ఎంతవరకు సమంజసమని అ ఖిలభారత యువజన సమాఖ్య వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కుతూ తీవ్రస్థాయిలో ఆరోపించారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి డయాలసిస్ సెంటర్ ను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలంలో ఏర్పాటు చేసిన దయాలసిస్ సెంటర్ ద్వారా ఈ ప్రాంత రోగులకు అవస్థలు తీరుతాయని భావించిన నేపథ్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రివర్యులు పేరుకు మాత్రమే డయాలసిస్ సెంటర్ ప్రారంభించి మరుసటి రోజు నుంచే సేవలను నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారులకు గాని ప్రజాప్రతినిధులకు గాని రోగుల అవస్థలు పట్టవా అంటూ ఆయన ప్రశ్నించారు. దయాలసిస్ సెంటర్ ప్రారంభించిన 24 గంటల్లోనే ఇక్కడి నుండి సామాగ్రి మొత్తాన్ని జిల్లా కేంద్రానికి తరలించి పేరుకు మాత్రమే డయాలసిస్ సెంటర్ గా ఆసుపత్రిని రూపొందించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని కాకుండా మఖ్తల్ నియోజకవర్గం లోని దయాలసిస్ పేషెంట్లను ఆదుకునేందుకు ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ స్పందించి డయాలసిస్ సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్

చలో వరంగల్ గోడ పత్రిక ఆవిష్కరణ

పెబ్బేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పెబ్బేరు మండల కేంద్రంలో మాజీ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాననుసారం మండల అధ్యక్షుడు వనం రాములు ఆధ్వర్యం లో ఛలోవరంగల్ గోడ పత్రిక ఆవిష్కరణ అట్టహాసంగా జరిగింది. ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ సన్నాహక సమా వేశానికి రావాలని పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుట్టి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే 25 ఏళ్లలో 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా 10 ఏళ్ళు అధికార పార్టీగా సంవత్సర కాలం ప్రతిపక్ష పార్టీ గా ఉన్నాం అని, 16 నెలల్లో రేవంత్ రెడ్డి పాలన ఇంత ఘోరంగా ఫెయిల్ అవుతుంది అని ఎద్దేవా చేసారు. బిఆర్ఎస్ అధినేత చెప్పిన హామీలకు తోకలు తగిలించి నువ్వు సీఎం అయ్యావని, కళ్యాణ లక్ష్మి లక్ష అంటే తులం బంగారం ఎక్కువ ఇస్తానని, రైతు బంధు 10,000 అంటే 15,000 అని దళిత బంధు 10 లక్షలు అంటే 12 లక్షలు అని చెప్పడం వల్ల జనాలు నీ మాయ మాటలు నమ్మి మోసపోయి ఈ రోజు ఘోస పడుతున్నారని, తెలంగాణ రాక ముందు ముంబై కి వలసలు వెళ్లేవారని, బడుగు బలహీన వర్గాల ఇంట్లో పెళ్లిళ్లు చేయాలంటే దేశం గుంపులు ఎక్కేవారని, కాన్పులు చేయాలంటే ఎన్నో రకాల ఇబ్బందులు పడేవారని, తెలంగాణా వచ్చాక ముంబైకి బస్సు బందు అయ్యిం దని, కల్యాణ లక్ష్మి ద్వారా గుంపులు బంధు అయ్యాయని, కేసీఆర్ కిట్ ద్వారా ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులకు మెట్టినింటి బాధలు తప్పాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సత్య రెడ్డి, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, మాధవ రెడ్డి, గుడిసె మొగులన్న, కిషోర్ రెడ్డి, సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, గిరి, వీరస్వామి, కొండల్ మన్యం, పరుశరామ్ యాదవ్, నాగరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభ వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీరంగాపూర్ మండలాన్ని అభివృద్ధి చేయండి

డిగ్రీ కళాశాల,30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

రంగనాయక స్వామి ఆలయానికి పర్యాటక శోభ కల్పించండి

రాష్ట్ర ప్రభుత్వానికి రాచాల విజ్ఞప్తి

శ్రీరంగాపూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : అభివృద్ధికి నోచుకోని శ్రీరంగాపూర్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. రాచాలకు నాయకులు డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, భగీరథ,వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, స్థానిక ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ గ్రామంలోని అన్ని వార్డులలో నడక సాగించి రంగనాయక స్వామి ఆలయంలో ముగించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మండల కార్యాలయాలు లేక ప్రజలు, ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వాటిని నిర్మించాలని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. రంగసముద్రం కట్టకింద నివాసం ఉంటున్న ప్రజలు వర్షాకాలంలో భయంతో జీవిస్తున్నారని, ఊట నీరు ఇండ్లలోకి రావడంతో ఇండ్లు మెత్తబడి కూలిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి మరోచోట పునరావాసం కల్పించి ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డు మీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మించాలని లేనిపక్షంలో కనీసం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. 100 ఏళ్ల చరిత్ర సంస్థానాధీశుల కాలం నాటి ఆలయాలకు పర్యాటక శోభ ప్రతిపాదనలకే పరిమితమవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం అభివృద్ధి, టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించి, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కనీ రమేష్, నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, రాఘవేందర్, మహేందర్ నాయుడు, దేవర శివ, గుంటి రవి, రాజేష్, రవి నాయుడు, బిసన్న, సుమన్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రాచాల

వైశాఖపురం గ్రామానికి పూర్తి సహకారం అందిస్తాం : ఎమ్మెల్యే

పెబ్బేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం వైశాఖపూ ర్ గ్రామానికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తూడి మే ఘారెడ్డి గ్రామస్తులు కావాలి గోవిందుకు తెలియజేశారు. వైశాఖ పురం గ్రామానికి 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు గాక ఎమ్మె ల్యేను సంప్రదించగా మరో 10 ఏళ్లు అదనంగా కేటాయించిన్‌ట్లు, అంబేద్కర్ భవనానికి 5 లక్షల రూపాయలు, మైనారిటీ భవనానికి ఐదు లక్షల రూపాయలు అడగగా దానికి సానుకూలంగా స్పందించి త్వరలో మంజూరు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కావలి గోవిందు, కంకలి కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

చర్చిలో ఏసుక్రీస్తు భక్తి గీతాలు ఆలపిస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని ఎంబి సీయోను చర్చ్ పాస్టర్ ఏఎస్ గిద్యోన్ ,సంఘ కార్యదర్శి జి.యోనా తెలిపారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కరుణ, ప్రేమ, శాంతి సందేశాలను ఇచ్చిన బైబిల్‌ను ప్రతి ఒక్కరు అనుసరించాలని వారు తెలిపారు. 40 రోజుల పాటు ఉపవాస దీక్షలను చేపట్టి గుడ్ ఫ్రైడే రోజు దేవునికి మహిమకరం చేశారు. అనంతరం ఏసుక్రీస్తు భక్తి పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమం లో సంఘ చైర్మన్ జి మోషే, సంఘ మత పెద్దలు ఆనంద్, సుదర్శన్, పిలోగు, శేఖర్, ప్రతాప్ ,ఎల్ ఏం రాజు, యాకోబు, మోషే ,మలాగర్, మతవిశ్వాసకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్న చింతకుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. 33 కెవి లైన్ వెంబడి ఉన్న చెట్లను తొలగింపు చేస్తుండడం వలన మండల కేంద్రంతో పాటు ఏదులాపూర్,మద్దూర్, అల్లిపూర్, ఉంద్యాల గ్రామాల్లో శనివారం ఉదయం 7 గం.ల నుంచి 11 గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఆయన తెలిపారు.ఆయా గ్రామాల ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని ఏఈ కోరారు.

కార్పొరేట్ కళాశాల గుర్తింపు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : కార్పోరేట్ కళాశాలలకు ధరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులా ల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కార్పోరేట్ కళాశాలల గుర్తింపు కొరకు ఆయా కళాశాలల యాజమాన్యం వారు ధరఖా స్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు చేయదలుచుకున్న యాజ మాన్యం తమ కళాశాల గుర్తింపు, విద్యార్థులకు కల్పిస్తున్న హాస్ట ల్ సదుపాయాలు తదితర వివరాలు, తరగతి గదుల పూర్తి వివ రాలను తెలంగాణ ఈ పాస్ వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 30వ తేదిలోగా పూర్తి వివరాలు ఆన్‌లైన్ ద్వారా నింపి ఒకకాపీ ప్రింట్ తీసుకుని జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

పెబ్బేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పెబ్బేర్ బైపాస్‌లో కనక దుర్గ వెంచర్ బస్ స్టాప్ ముందు యూటర్న్‌లో రోడ్డు దాటు తుండగా అతి వేగంగా ఉన్న కారు టిఎస్ 08హెచ్9692 హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. టీవీఎస్ ఎక్సెల్ టిఎస్ 32ఎ5214 ప్రయాణిస్తున్న పెబ్బేరు పట్టణానికి చెందిన ఏల్లస్వామి 40 సంవత్సరాలు అక్కడికక్కడ మృతి చెందాడు. అతని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పెబ్బేర్ ఎస్సై యుగంధర్ రెడ్డి తెలియజేశారు.

నేడు భూభారతి పై అవగాహన సదస్సు

గండీడ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : గండీడ్ మండలం వెన్నాచేడ్ గ్రామంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో శనివారం ఉదయం 9 గంటలకు భూ భారతి కొత్త చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల డిప్యూటీ తహశీల్దార్ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఆర్డిఓ లు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవగాహన సదస్సులో గ్రామ కార్యదర్శిలు, ఏ ఈ ఓ లు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతి హాజరుకావాలని ఆమె కోరారు.

డిప్యూటీ సీఎంని కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్

అయిజ మండల కాంగ్రెస్ నాయకులు

అయిజ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : హైదరాబాద్ లోని ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ నివాసంలో గురువారం రాత్రి అ లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, అయిజ మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను కలసి ఆయనకు బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం వారు మాట్లాడుతూ సం

క్రీడలతో బంగారు భవిష్యత్

క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేసిన దృశ్యం

మక్తల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : విద్యార్థి దశ నుంచే క్రీడలలో విశేషంగా రాణించడం ద్వారా భవిష్యత్తు బంగారుమయం అవుతుందని మక్తల్ సీఐ రామ్‌లాల్ అన్నారు. నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయిసబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు రాష్ట్ర,జాతీయ స్థాయిలోరాణిస్తే భవిష్యత్తులో స్పోర్ట్స్‌కోటాలో ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. తన సుదీర్ఘ క్రీడల నిర్వహణలో ఉద్యోగ విరమణ తర్వాత కూడా క్రీడారంగానికి విశ్రాంతపీఈటీ బి.గోపాలం విశేషసేవలను అందించడం అభినంద నీయమని అన్నారు. జిల్లా స్థాయి పోటీలలో విశేషంగా రాణించిన దివ్య, లక్ష్మి, ప్రవీణ, మేఘన, విశ్వాస, కౌసల్య,అఖిల, శ్రావణి, మధుప్రియ,మల్లీశ్వరి, రాజేష్, శివ, జగదీష్, మణికుమార్, యోగేందర్, రహీం, గణేష్, వెంకటేష్‌లు ఈనెల 25 నుంచి 27 వరకు ఊట్కూరు మండలంలోని బిజ్వార్‌లో జరిగేరాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని విశ్రాంత పీఈటీ బి.గోపాలం తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో సత్య ఆంజనేయులు, రమేష్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, స్వప్న,అనిత, రాఘవేందర్, రమేష్,భీమ్‌రెడ్డి,నాగమణి,శాంతకుమారి, ఆంజనేయులు, మధుబాబు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై వాల్ పోస్టర్లు విడుదల

బాల్య వివాహాల నివారణపై వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్

లింగాల, ఏప్రిల్18 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం కైలాస సత్యార్థి చిల్డ్రన్ యాక్సిస్టు జస్టిస్ ప్రాజెక్టు సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలని వారణపై వాల్ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం కోనేరు సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు వివాహాలు చేయాలని, బాల్యంలో వివాహాలు చేయడం నేరం అన్నారు. మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని సూచించారు. ఎవరైతే చట్టాన్ని అతిక్రమించి బాల్యంలోనే వివాహాలు చేసినట్లయితే బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం రూ.లక్ష జరిమానాతో పాటురెండు సంవత్సరాలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచార్యులు, కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ నేడు పేటలో ర్యాలీ

మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ నేడు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ ఉంటుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డా. రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. నిరసన ర్యాలీకి అన్ని కార్మిక సంఘాల నాయకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. వినతిపత్రం రాష్ట్రపతికి చేరేలా కృషి చేద్దామన్నారు.

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

■ బిజెపి నారాయణపేట పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్‌కుమార్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ దక్కన్ హెరాల్డ్ కేసులో కోర్టులో తేల్చుకోవాలి తప్ప కార్యకర్తలను ఉసిగొల్పి ఈడి ఆఫిసులముందు ఆందోళన చేసి ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తములపై ఉమ్మివేస్తే తమ ముఖంపైనే పడుతుందని గ్రహించాలన్నారు. కాంగ్రెస్‌కు నిజంగా రాజ్యాంగంపై కోర్టులపైనమ్మకం ఉంటే ఇలాచౌకబారు ఆందోళనలు చేయరని అన్నారు.కానీ రాజ్యాం గాన్ని చేతిలో పట్టుకునితిరుగుతూ రాజ్యాంగానికికాంగ్రెస్ నేతలు తూట్లు పొడుస్తున్నారాని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్‌ను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధిస్తే రాజ్యాంగ బద్దంగా కోర్టుకు వెళ్లి విజయం సాధించారని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే రాజ్యాంగ బద్దంగా కోర్టుకు వెళ్లి పునితులుగా బయటికి రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రధానిని కేంద్ర మంత్రులను నోటికొచ్చినట్లు విమర్శిస్తే కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలి వస్తుందని హెచ్చరించారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు : ప్రజా ప్రతినిధి హోదాలో ఉండిన అద్దంకి దయాకర్ రాహుల్ గాంధీతో మార్పులు కొట్టడానికి మోడీని తిట్టడం అనే ఆయుధాన్ని వాడుకుంటే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధి హోదాలో ఉండిన అద్దంకి దయాకర్ రాహుల్ గాంధీతో మార్కులు కొట్టేయడానికి మోడీని తిట్టడం అనే ఆయుధాన్ని వాడుకుంటే సహించేది లేదని స్థాయిని తెలుసుకొని మాట్లాడాలన్నారు. దేశానికి ప్రపంచంలో ఒక విలువని తెచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ నాయకులు పద్ధతి మార్చుకొని మాట్లాడాలన్నారు. స్వచ్ఛమైన భారతీయులుగా ఒక మోడీ ఒక అమిత్‌షా, యోగిలు ఉన్నంత వరకు భారతీయ వ్యతిరేకతను భారతీయ పద్ధతులను ద్వేషిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ ఇంకే ఇతర పార్టీ నాయకులకు గాని అఖండ భారతంలో స్థానం ఉండదన్నారు. పద్ధతి మార్చుకోకుంటే కాలమే సమాధానం ఇస్తుందన్నారు.

చికిత్స పొందుతున్న సాయిబన్నను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సాయిబన్నను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట టౌన్,ఏప్రిల్18 ప్రభాతవార్త: నారాయణ పేట పట్టణంలోని సునంద హాస్పిటల్‌లో గడిమున్కన్ పల్లి గ్రామానికి చెందిన సాయిబన్న ప్రమాదవశాత్తు గాయపడి పెల్విస్ ఎముక విరగటంతో డా. ప్రసాద్ శెట్టి చికిత్స నిర్వహించారు. కోలుకుంటున్న తరుణంలో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సాయిబన్నను పరామర్శించి డాక్టర్ ప్రసాద్ శెట్టి తో చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి క్రిటికల్ సర్జరీను అతి తక్కువ ఖర్చుతో విజయవంతం చేయడం పట్ల డా.ప్రసాద్ శెట్టి, డా.దీపిక శెట్టిలనును రాజేందర్ రెడ్డి అభినందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు సుభాష్, చెన్నారెడ్డి, కన్నా జగదీశ్, చంద్రకాంత్, విజయ్ సాగర్ తదితరులు ఉన్నారు.

కారు-ద్విచక్ర వాహనం ఢీ : యువకుడు మృతి

మృతి చెందిన బాలరాజు(ఫైల్)

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గేటు వద్ద శుక్రవారం రాత్రి టీఎస్ 13 ఇయు 7878 నెంబర్ గల కారు ద్విచక్ర వాహ నాన్ని ఢీకొన్న సంఘటనలో బాలరాజు (27) అనే యువకుడు మృతి చెందాడు. రెండు వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులలో నాగర్‌కర్నూల్ మండలం గన్యాగుల గ్రామానికి చెందిన బాలరాజు అనే యువకుడు మృతి చెందగా, పెద్దముద్దునూరు గ్రామానికి చెందిన మల్లేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.మృతుడు బాలరాజు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు.

పోలీసులకు ఆత్మరక్షణ కవచం వ్యాయామం

■ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

■ వ్యాయామశాలను ప్రారంభించిన ఎస్పీ

వ్యాయామశాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్,ఏప్రిల్18 ప్రభాతవార్త: వ్యాయామం పోలీసులకు ఆత్మ రక్షణ కవచంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ప్రతిరోజు వీలున్న సమయంలో వ్యాయామం చేయడం తప్పని సరిగా అలవాటు చేసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతనంగా వ్యాయామశాలను రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పోలీసుశాఖలో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందితో పాటు వ్యాయామం చేశారు. వ్యాయామంలో ముఖ్యమైన పరికరాలు ప్రస్తుతం అందుబాటులో లేకపోయినప్పటికీ త్వరలోనే జిల్లా సాయుధ దళం కార్యాలయంలో అధునాతన వ్యాయామ పరికరాలు పరికరాలతో జిల్లాలోని పోలీసులు ఉదయం సాయంత్రం వేళల్లో వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఆరోగ్యవంతమైన పోలీసుగా ప్రజలకు భరోసా కల్పిస్తూ బాధ్యతగా నిలువాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.వ్యాయామం లేని మానవుడు ఈ సమాజంలో అనేక రోగాల బారిన పడుతూ చిన్నతనంలోనే షుగర్, బీపీ, థైరాయిడ్, రకరకాల వ్యాధులతో మానవుని జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరు వ్యాయామంపైన శ్రద్ధ పెట్టాలని ఎస్పీ సూచించారు. పోలీసులతో పాటు సామాన్య ప్రజలు కూడా తమకు అందుబాటులో ఉన్న పరికరాలతో పాటు మార్నింగ్ వాకింగ్ ఈవెనింగ్ వాకింగ్ ముఖ్యమని అన్నారు. అంతేకాక మహిళలకు ప్రధానంగా ఆత్మ రక్షణ విద్య ఎంతో దోహదపడుతుందని మహిళలు చిన్ననాటి నుంచే కరాటే శిక్షణలో శిక్షణ పొందుతూ ఆత్మరక్షణ విద్యలో నిష్ణాతులై ఉండాలని శత్రువులను ఎదుర్కోవడానికి ఆత్మరక్షణ విద్య మహిళలకు ఎంతో దోహదపడుతుందని ఎస్పీ అన్నారు, వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉంటాయని ఏఆర్ పోలీసులతోపాటు సివిల్ పోలీసులుఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు, ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, మగ్దూం భారీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం

గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం : సిడిపిఓ దమయంతి

అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న సిడిపిఓ దమయంతి

లింగాల, ఏప్రిల్18 ప్రభాతవార్త: చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సిడిపిఓ దమయంతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 22 వరకు పోషణ పక్షం 2025 పోషణ్ అభియాన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాల్లో భోజనం చేయాలని సూచించారు. 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లులను కోరారు. అంగన్‌వాడీ పోషణ పక్షంలో భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గిరిజ,పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు తల్లులు హాజరయ్యారు.

ముదిరాజ్‌లకు అండగా ఉంటా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ముదిరాజ్ సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణం, శ్రీనివాస కాలనీలోని ముదిరాజ్ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ముదిరాజ్ బిడ్డలకు మహబూబ్‌నగర్‌లో పరిపూర్ణమైన నాయకత్వం ఉందన్నారు. ఎన్‌పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్ కుటుంబంలో ఐఎఎస్ అధికారులు ఉన్నారని,అలాగే ప్రతి ఇంట్లో కూడా మనపిల్లల ఎవరో ఒకరైనా మంచి స్థాయికి ఎదగాలన్నారు. భగవంతుడు మన పెద్దలు ఇచ్చిన విలువైన ఆస్తి ఇది అని ఆయన అన్నారు. మారుతున్న పరిస్థితుల్లో విద్య కోసమే ఈ స్థలం ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. మన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల శాతం కేవలం 2 లేదా 3 శాతానికి మించి ఉండదని, అందుకే, పోటీ ప్రపంచంతో మన పిల్లలు పోటీ పడే విధంగా నైపుణ్య శిక్షణ ఇప్పించాలన్నారు. మహబూబ్ నగర్ పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ మంచి స్థలంలో విజ్ఞాన కేంద్రంగా, ఒక విజన్ తోటి ఆలోచన చేసి ఈ స్థలాన్ని ఉపయోగించుకుంటే బాగుంటుందన్నారు. భవిష్యత్తు తరాలకు మనం భరోసా ఇచ్చే విధంగా మన పెద్దలు ఏదైతే స్థలం మనకు ఇచ్చారో ఆ స్థలంలో ఒక అధునాతన విజ్ఞాన కేంద్రం ఏర్పాటు ఎంతైనా అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 200 మంది పేద విద్యార్థులకు పెద్ద మనసు తోటి లక్ష్మణ్, వెంకటయ్య నీట్, ఎస్సెట్ ఎంట్రెన్స్‌ల శిక్షణ కోసం వారికి సహకరిస్తున్నారని వారిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు కూచిపూడి నృత్యంలో ప్రపంచ రికార్డు సాధించిన పల్లవిని ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వివిధ మండలాలకు చెందినముదిరాజ్ సంఘంసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, గోనెల శ్రీనివాస్, పండుగ సాయన్న సామాజిక సంఘం అధ్యక్షులు క్రిష్ణ ముదిరాజ్, మైత్రి యాదయ్య, జిల్లా కలెక్టరేట్ ఎఓ శంకర్, మహేందర్ ముదిరాజ్, విజయ్ బాబు, దోమ పరమేశ్వర్, గంజి వెంకన్న, రామకృష్ణ, గణేష్, బండి మల్లేష్, రామాంజనేయులు, ఎన్.శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఏప్రిల్18ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పేర్కొన్నారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సంప్రదించి సహాయం కోరిన వేంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నారు.అందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి మండలం, పట్టణానికి సంబంధించిన మంజూరైన 60 మంది లబ్దిదారులకు 19 లక్షల 50 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణానికి, మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల పఠన మందిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

బస్టాండ్ ప్రాంగణంలో పఠన మందిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన నూతన పఠన మందిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. పఠన మందిరంలో ప్రస్తుతం ఉన్న పుస్తకాలను, అలాగే మోలిక వసతు లు గురించి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు అవసరమైన అన్ని రకాల పేపర్స్ తో పాటుగా మంచి బుక్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ఇక్కడ అవసరమైన అన్ని వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని, పఠన మందిరంలో ఎసి ఏర్పాటు చేయాలని గ్రంథాలయ చైర్మన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుందాం!

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వెల్దండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: గ్రామ గ్రామాన బీజేపీ పార్టీ బలోపేతం చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుందామని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ వై.శేఖర్‌రెడ్డిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ పార్టీ క్రీయాశీల సభ్యత్వ సదస్సును మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్దయాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో సుస్థిర పాలన అందుతుందని, దేశ ప్రజలు హర్షిస్తున్నారన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకొని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, పరమేష్‌గౌడ్,శశిధర్‌రెడ్డి, శ్రీనివాసాచారీ, విష్ణుగాడ్, దేవేందర్ ముదిరాజ్, శ్రీశైలంముదిరాజ్, దశరథం తదితరులు ఉన్నారు.

మే 20న జరిగే జాతీయ సమ్మెను ఆశా కార్యకర్తలు విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: కార్మికులకు నష్టంకలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ,కార్మిక హక్కులను కాపాడాలని కోరుతూ దేశవ్యాప్తంగా మే 20న జాతీయ సమ్మె జరుగనున్న నేపథ్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలలో నిరసన సభలలో ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆషా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆశా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు స్వాతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలన్నీ మార్చేసి యజమానులకుఅనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నదని దీనిని కార్మిక వర్గం ఐక్యతతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ మాట్లాడుతూ జాతీయ సమ్మెలో కార్మిక వర్గం ఐక్యతతోఉద్యమించాలన్నారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి ,జిల్లా నాయకులు మహ్మద్ ఆలీ, జిల్లాకార్యదర్శి గౌరమ్మ, అనురాధ ,నర్మద, సాబేర బేగం, పార్వతి,సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

మానవపాడు, ఏప్రిల్18 ప్రభాతవార్త: గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని అయిజ పట్టణంలో ఈనెల 19, 20న నిర్వహించే మహిళ కబడ్డీ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయ్‌ని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు కర్నూల్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఇద్దరినివారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల రంగారెడ్డి కిషోర్, ఇలియాంజర్, యోబు, అంజి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీకి ఎంపికైన యువకులకు లగేజ్ బ్యాగులు అందజేత

ఆర్మీకి ఎంపికైన యువకులకు లగేజి బ్యాగులు అందజేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, ఏప్రిల్18 ప్రభాతవార్త: ఇటీవల ఇండియన్ ఆర్మీలో ఎంపికైన దామరగిద్ద మండల యువకులకు శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కే.బీమయ్యగౌడ్ శాలువాతో సన్మానించి ఆర్మీలో ఎంపికైన యువకులందరికి లగేజ్ బ్యాగులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశరక్షణ కోసం ఆర్మీలో ఎంపికైన యువకులను అభినందించారు.ప్రతి యువకుడు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. లగేజ్ బ్యాగ్‌లు అందజేసిన భీమయ్య గౌడ్ కు యువకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శంభులింగం,శశిధర్, శెట్టిశ్రీనివాస్, మహేష్, కిష్టప్పతో బాటు తదితరులు ఉన్నారు.

భూ భారతిపై రెవెన్యూ సదస్సులు

● రేపు నాగర్ కర్నూల్‌కు రానున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా ధరణి పోర్టల్‌ను తీసివేసి దాని స్థానంలో రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండే టట్టు సులభతరంగా భూభారతి పోర్టల్‌ను రూపొందించడం జరిగింది. అందులో భాగంగానే రేపు రైతులకు, ప్రజలకు భూభారతి పోర్టల్‌మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అబ్కారీశాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇన్చార్జి మంత్రి డా. దామోదర రాజనరసింహ, ఎంపిడా.మల్లు రవి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్, ఎమ్మేల్యేలు,ఎమ్మెల్సీలు, వివిధ హోదాలలో ఉన్న ఛైర్మన్‌లు అధికార యంత్రాంగం పాల్గొంటారు.నియోజకవర్గానికి సంభందించిన బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌లు, ఆయా మండలాలకు సంభందించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటూ ఆయా మండలాల నుంచి రైతులను కూడా పాల్గొనే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

వైద్య శిబిరం విజయవంతం

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో సొంత గూటికి...

కంగ్టి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీపై ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సేవలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సిద్దుపాటిల్, మాజీ సర్పంచ్‌లు బసప్ప, ప్రకాష్, రాజుల అనుచరులకు బిఆర్ఎస్ పార్టీ ఖండువాలు కప్పి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కారెక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు ఆంజనేయులు సేట్, మాజీ ఎంపిపి అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మజీ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ పాటిల్, విశ్వనాథ్, మాజీ సర్పంచ్ కృష్ణ ముదిరాజ్, సాయిలు, నాయకులు మాణిక్‌రెడ్డి, పవన్‌పాటిల్ సంజుపాటిల్, సాయిగౌడ్, రమేష్‌పాటిల్ దత్తు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందరమ్మ ఇళ్లు

రూప్లతండాలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం

సిర్గాపూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: ధరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ భీంరావునాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రూప్లానాయక్ తండాలో ఎంపిడిఓ మల్సూర్‌నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా భీంరావు నాయక్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రతి హామిని అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భీమేష్, ఇందిరమ్మ కమిటి సభ్యులు వెంకట్, సక్రిబాయి పాల్గొన్నారు.

చక్రియాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చక్రియాల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

చౌటకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని చక్రియాల్‌లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ధాన్యాన్ని మధ్యదళారులకు అమ్ముకుని ఆగం కావొద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తరలించి ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. సన్న బియ్యం రకానికి ప్రభుత్వం మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్‌గా అందిస్తున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పత్త రాములన్న, చక్రియాల్ అధ్యక్షుడు సిహెచ్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ రోళ్లపాటి పండరి, మాజీ ఎంపిటిసి సభ్యులు టి.పండరి, ప్రభురెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బి లక్ష్మణ్, ఆర్.సత్యనారాయణ, అంజిరెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజ నర్సింహారెడ్డి, ఆనందం, లింగయ్య తదితరులు ఉన్నారు.

జహీరాబాద్ డిపోలో మర్యాద దినోత్సవం

ఆర్టీసి క్యూఆర్ కోడ్‌కి చైన్‌ను విడుదల చేస్తున్న డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్‌లో ఎండి సజ్జనార్ ఆదేశాలమేరకు శుక్రవారం మర్యాద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతి మాసంలో 3వ శుక్రవారం మర్యాద దినోత్సవ జరుపుకంటూ వస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన మర్యాద దినోత్సవానికి ముఖ్యఅతిథిగా డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎండి సజ్జనార్ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన కీ చైన్స్‌ను డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డిలు విడుదల చేశారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆర్టీసి సంబంధించిన అన్ని రకాల సేవలను పొందవచ్చని డిపో మేనేజర్ జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు. కీచైన్‌ను పోలీసు సిబ్బందికి, డిపోసిబ్బందికి, ప్రయాణీకులకు అందచేశారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్యారానగర్, నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 73వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షల్లో పాల్గొంటూ తమ నిరసనను తెలుపుతున్నారు. రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, రైతు నాయకులు అమ్మగారి సదానంద రెడ్డి, మద్ది బాల్‌రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పోచుగారి మోహన్ రెడ్డి, కొత్తపల్లి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, జగ్గారెడ్డి, బాల్ రెడ్డి, సూర్యనారాయణ, కాలకంటి బాల్‌రెడ్డి, ఆంజనేయులుయాదవ్, ఉదయ్ కుమార్, మద్ది మోహన్ రెడ్డి, ఆయుబ్, నర్సింలు, బక్క సత్యనారాయణ, మండల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష దృశ్యం

అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జెఎన్‌టియు విసి కిషన్‌కుమార్‌రెడ్డి

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్ నరసింహ

చౌటకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాల్సిన అవసరం విద్యార్థులపై ఉంటుందని జేఎన్టీయూ వైస్ ఛాన్స్‌లర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మూడురోజులుగా నిర్వహించిన టెక్నికల్ సైన్స్ 2కే25 ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి.ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి వైస్ ఛాన్స్‌లర్ ముఖ్య అతిథిగా హాజరై కళాశాలలో ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్‌ను ప్రారంభించి 100 సైకిళ్లను రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుతో కలిసి విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్‌లర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అందుకున్న విద్యార్థులకు ఉన్నత స్థానాల్లో నిలుస్తారన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ ప్రత్యేక దృష్టితో కళాశాల అభ్యున్నతికి కృషి సల్పుతుండటం అభినందనీయమని కొనియాడారు. కళాశాలను గ్రీన్ క్యాంపస్‌గా మార్చాలన్న ఉద్దేశంతో మంత్రి దామోదర్ విద్యార్థులకు 100 సైకిళ్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. అందోలు వద్ద ఫార్మసీ కళాశాల నిర్మాణానికి 15 ఎకరాల భూమిని కేటాయించారన్నారు.

ఆటపాటలతో జోష్‌లో విద్యార్థులు...

మూడు రోజులుగా కళాశాలలో కొనసాగుతున్న ఉత్సావాల ముగింపును పురస్కరించుకుని కళాశాలలో జోష్ నెలకొంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వైస్ ఛాన్స్‌లర్ కిషన్ కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులు డాన్సులు, ఆటలు, పాటలతో అదరగొట్టారు. సినీమా పాటాలకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థులు స్టెప్పులు వేస్తూ సభికులను హోరెత్తించారు.

కళాశాలలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అంద చేశారు. వివిధ విభాబాల క్రీడాపోటీలు, టెక్నికల్, నాన్ టెక్నికల్ ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించిన ఆయా విభాగాలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, అధ్యాపకులు రజనేష్, జోషీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సునీతారెడ్డి, ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రథాన్ని సిద్ధేశ్వర ఆలయానికి ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా సిద్ధేశ్వర జాతర ఉత్సవాలు

-ఆకట్టుకున్న రథం ఉరేగింపు..భక్తిని చాటిన అగ్ని తొక్కడం

కంగ్టి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో మూడు రోజులుగా శ్రీ సిద్ధేశ్వర స్వామి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఉదయం అగ్ని తొక్కడం కార్యక్రమం కొనసాగింది. భక్తులు స్వామివారిని స్మరిస్తూ అగ్నిగుండం దాటారు. ప్రత్యేకంగా అలంకరించిన రథాన్ని భజనలు చేస్తూ, స్వామివారిని స్మరిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా ఆలయం వరకు ఊరేగించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ దారం వెంకన్న, ఆలయ ఎండోమెంట్ అధికారి రుద్రప్ప, భక్తులు పాల్గొన్నారు.

నేడు దళిత హక్కులు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్

నిజాంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : మండల కేంద్రంలోగల వంజర సంఘం కమ్యూనిటీ హాల్లో నేడు శనివారం నాడు జరగబోయే ఏప్రిల్ మాసం మహనీయులు జయంతి ఉత్సవాల్లో భాగంగా దళిత హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సును డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున, ఈ సదస్సుకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ డిడి శశికళ, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ హాజరవుతున్నారు కావున మండలంలో ఆయా గ్రామాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత సదస్సుకు సకాలంలో హాజరై సంక్షేమ పథకాలు హక్కులపై అవగాహన, అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, మేకల రమేష్, బ్యాగరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొల్చారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్న ఘణపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి శుక్రవారం పిఎసిఎస్ చైర్మన్ నాగయ్యతో కలిసి ప్రారంభించారు. ముందుగా తూకానికి కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, ధాన్యాన్ని తూకం వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి, దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేయాలని పిఎస్‌సిఎస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూరెగారి నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, బాగారెడ్డి, రాజా గౌడ్, రవితేజ రెడ్డి, ముత్యంగారి సంతోష్ కుమార్, సందీప్, లక్ష్మీనారాయణ గౌడ్, మురళి గౌడ్, మంగలి శంకర్, సీఈఓ కృష్ణ, రైతులు, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

అల్లాదుర్గంలో ఎడ్ల బండ్ల ఊరేగింపు దృశ్యం

వైభవంగా బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

-ఆకట్టుకున్న బండ్ల ఊరేగింపు

అల్లాదుర్గం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శ్రీబేతాళ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బేతాళస్వామికి రంగురంగు కాగితాలతో అలంకరించిన ఎడ్ల బండ్లను గోవింద నామస్మరణతో సన్నాయి సప్పుళ్లతో, బ్యాండ్ మేళాల మధ్య ఆలయం చుట్టూ 5 మార్లు ప్రదక్షిణలు చేయించారు. అల్లాదుర్గంకు చెందిన ఆకుల వెంకయ్య, బహిరన్‌దిబ్బకు చెందిన లేకి దుర్గయ్య బండ్లు ముందు వరుసలో ఉండి అందరిని ఆకట్టుకున్నాయి. జాతర ఉత్సవాలకు మండల ప్రజలతో పాటు తెలంగాణలోని ఆయా జిల్లాలు, కర్ణాకట, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని భూతపిశాచాలకు అధిపతి బేతాళ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా సాగేలా సిఐ రుణుకా సిబ్బందితో ఎడ్లబండ్ల ముందు బందోస్తును నిర్వహించారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

కొల్చారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: సిఎం రిలీఫ్ ఫండ్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ నాయకులు యాబన్నగారి రవితేజరెడ్డి అన్నారు. శుక్రవారం కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన వార్డ్ మాజీ సభ్యులు జుంజు రత్నయ్యకు సీఎంఆర్ఎఫ్ చెక్కును రవితేజరెడ్డి పార్టీ నాయకులతో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి గౌడ్, సంతోష ఎల్లేశం, మాజీ ఎంపిటిసి ఆదం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

కొల్చారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన చింతల శేకులు, విజయ దంపతుల కుమార్తె నవీన, భాస్కర్ వివాహం కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామ శివారులోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించగా, ఈ వివాహ వేడుకల నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూరెగారి నరేందర్ రెడ్డి, అరిగె రమేష్ కుమార్, సంతోష్ కుమార్, రవితేజ రెడ్డి, మురళి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం : డిఎస్‌పి ప్రసన్నకుమార్

కొల్చారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం కొల్చారంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో సంఘటన స్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ నెల 13వ తేదీన రాత్రికి రాత్రే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉద్రిక్త పరిస్థితుల మధ్య 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజు ఆవిష్కరించడంతో, అంబేద్కర్ విగ్రహం ముందు కొద్ది దూరంలో అదే స్థలంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు, యువకులు, ప్రజలు భూమి పూజ చేశారు. శుక్రవారం ఛత్రపతి శివాజీమహారాజ్ విగ్రహ నిర్మాణానికి సన్నాహాలు చేయడంతో ఇరువర్గాల వారు ఘర్షణకు దిగారు. దీంతో ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు రెండు వర్గాలవారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రత్యేక పోలీసు బాలగాలను రప్పించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం డీఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి అక్కడికి చేరుకొని వివాదాస్పద అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కొల్చారం పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఎవరైనా విగ్రహాలు ఏర్పాటు చేయాలంటే తప్పకుండా అనుమతి తీసుకోవాలని అన్నారు. రోడ్డు మధ్యలో ఇరుకు స్థలంలో విగ్రహాలు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ప్రయత్నించడం సమంజసం కాదని ఆయన అన్నారు. త్వరలో గ్రామ పెద్దలు, ఇరు వర్గాల వారితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడతామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

నిరంతరం అందుబాటులో ఉంటూ ఉచిత వైద్య సేవలు

బిబిఎల్ హాస్పిటల్ చైర్మన్ లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న బిబిఎల్‌హాస్పిటల్ చైర్మన్ లక్ష్మీనారాయణ

గుమ్మడిదల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారంలో తల్లిదండ్రులు చూపిన సేవా మార్గాన్ని మరిచిపోకుండా నిరు పేదలకు ఏదో రకంగా సేవ చేయాలని వైద్య వృత్తిని ఎంచుకొని నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో అన్నారం పరిధిలో బిబిఎల్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ సేవ గుణాన్ని చాటుతున్నారు. బిబిఎల్ హాస్పిటల్ చైర్మన్ లక్ష్మీనారాయణ, (ఎండి) ఆయేషా, భార్య శ్యామల (బిఏ ఎంఎస్) దంపతులు విద్యను అభ్యసించారు. భార్యాభర్తలు ఇద్దరు సేవా గుణములో ఒకరికంటే ఒకరు ముందుంటారు. పెద్ద వారికే కాకుండా పసి పిల్లలకు తమ వైద్య సేవలు ఉచితంగా అందాలనే ముఖ్య ఉద్దేశంతో సొంత నిధులను కేటాయించి పిల్లల వైద్య నిపుణులు నారాయణను ఏర్పాటు చేసుకొని 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు. సేవే మార్గంగా సమాజానికి తన వంతు బాధ్యతగా వైద్యవృత్తి ఎంచుకొని తల్లిదండ్రులు చూపిన మార్గాన్ని ఏనాడు మర్చిపోకుండా సమాజంలో ఉన్న పేదలకు సహాయం చేయాలని ముఖ్య ఉద్దేశంతో తనకంటూ ఒక సేవ మార్గాన్ని అవలంభించుకొని వైద్యవృత్తి సేవ చేస్తున్నారు.24 గంటలు ఎవరికి ఏ ఆపద వచ్చినా, రోగి లేవలేని పరిస్థితిలో ఉన్న ఒక్కఫోను ద్వారా ఇళ్లలోకి వెళ్లి ఉచిత వైద్యం అందిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పాటుచేసుకొని గ్రామంలోని నాయ కులు, ప్రజల మన్నలను పొందుతున్నారు. నిరం తరం ప్రజల ఆరోగ్యం పట్ల వాళ్లు కలిగి ఉన్న సేవా గుణం, ఆసక్తి, సేవలను ఈ విధంగానే కొనసాగా లని గ్రామస్థులు, పలువురు భార్యాభర్తలను అభినందిస్తున్నారు.

హేమ కుకింగ్ గ్యాస్ కంపెనీలో అవగాహన

సదాశివపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: అగ్ని మాపక వారోత్సవాలను పురష్కరించుకుని శుక్రవారం పట్టణంలోని హమ కుకింగ్ గ్యాస్ కంపెనీలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి బిక్షపతి, ఎల్ఎఫ్ అబ్దుల్ మున్‌ఆప్, డ్రైవర్ ఆపరేటర్ మహమ్మద్ తయ్యబ్, ఫైర్ మ్యాన్ మహమ్మద్ అష్ట, చైతన్య కుమార్, రవీందర్, సాయికుమార్, గ్యాస్‌గోడౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి పంచలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

-19న సంగీత్ దర్బార్-20న కళ్యాణోత్సవం

మనూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని బాదల్‌గావ్‌లో కొలువున్న శ్రీపంచలింగేశ్వర స్వామి షష్ఠమి వార్షికత్సోవాలకు ఆలయం ముస్తాబాయింది. ఈ నెల 19న సాయంత్రం 6.15 గంటలకు సంగీత్ దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. 20న ఉదయం 4.45 గంటలకు సుప్రభాత సేవ, ఆవాహిక మండపారాధన, రుద్రాభిషేకం, అభిషేకం, గణపతిపూజ నవగ్రహ సహిత రుద్రహోమం, ఉదయం 10.45 గంటలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు సకల మత స్థాపకులు శ్రీ కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో వైభంగా నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు నాట్యనంద కళాబృందం శ్రీ భరత్ బృందంచే భరత్ నాట్యం కార్యక్రమం ఉంటుందన్నారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కరుణాకటాక్షాలను అందుకోవాలని నిర్వాహకులు సూచించారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

రామచంద్రాపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ముంబై కాలనీకి చెందిన నిరుపేద వ్యక్తి సురకంటి బాలరాజు మృతి చెందడంతో దహన సంస్కారాల నిమిత్తం ఏకే ఫౌండేషన్ భాధ్యులు షేక్ అబ్దుల్ ఖదీర్ తన వంతుగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసహాయం అందచేశారు. కులమతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

పాపన్నపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు దుబ్బాక శ్రీసద్గురు స్వామి సమర్థ మహారాజ్ తరఫున శుక్రవారం రూ. 11 వేల ఆర్థిక సహాయం అందచేసినట్లు కొత్త విషాంత్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా కొత్త విషాంత్ గుప్తా మాట్లాడుతూ స్వామి సమర్థ మహారాజ్ ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తూరి స్రవంతి శ్రీనివాస్, మధు, పిల్లల మేనమామ కమలాకార్ చంద్రమోహన్ ఉన్నారు.

తాగునీటి పైపులైను పనులు ప్రారంభం

పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్

అమీన్‌పూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మంచినీటి సరఫరాలో శాశ్వత పరిష్కారానికి చేపట్టిన పైప్ లైన్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోనీ బంధంకొమ్ము శ్రీధం హిల్స్ కాలనీలో 160/110 ఎంఎం హెచ్‌డిపి మంచి నీటి సరఫరా పైప్ లైన్ పనులను శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజలకు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి.జి.ఎం చంద్రశేఖర్, ఏ.ఈ. పూర్ణేశ్వరీ, మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు, కొల్లూరు గోపాల్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ చౌటకురి మహిపాల్ రెడ్డి, దాసు యాదవ్, సురేందర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదవాని వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

కొల్చారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబం ఒడ్డె ఊసెన్ పెళ్లి నిమితం మాజీ సర్పంచి తిరుణగారి గోదావరి రూ. 5 వేలు, 30 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నాగులగారి సుధాకర్, ఉపాధ్యక్షులు నాగరాజు, నారాయణ, నరేందర్ సోమేష్, పుష్పారాగి, నిర్మల పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...

కిష్టాపూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వరిగుంతం నాగరాజు, సాదుల సుధాకర్‌లు బట్టలు, ఇతర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమం